# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 298 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | డిసెంబర్ | 7-12-2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




# గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదు

- తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట
- పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం

**హైదరాబాద్, 6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**
గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ -మిగతా 2 లో



## అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన

- కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుంది
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలే ఇచ్చింది
- తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,**
కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీ -మిగతా 2 లో


## పోలీస్ శాఖ పై రేవంత్ సర్కార్
# వరాల జల్లు



### పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు

- అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు
- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ
- పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన
- సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం
- ప్రజా పాలన విజయోత్సవాలలో సిఎం రేవంత్ రెడ్డి
- హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు
- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, 6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**
ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న -మిగతా 2 లో



## ఈ నెల 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

- కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్,**
తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు -మిగతా 2 లో

## డాలర్ స్థానంలో వేరే కరెన్సీని ఉపయోగించే దేశాలపై పన్నులు

### డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ,**
అంతర్జాతీయ వ్యాపారంలో డాలర్‌కు ప్రత్యామ్నాయం లేదని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. డాలర్ స్థానంలో వేరే కరెన్సీని -మిగతా 2 లో

## హై'దరా'రాబాద్ నగర్ శివార్లలో డర్టీ పిక్చర్స్




**నీలగిరి ఎక్స్‌ప్రెస్ ఎఫెక్ట్**

**హైదరాబాద్,6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అని గత నెల 24వ తారీఖున నీలగిరి ఎక్స్ప్రెస్ లో ప్రచురితమైన కథనానికి ముఖ్యమంత్రి స్పందించి నేడు ట్రాన్స్ జెండర్స్ కి 44 మందికి ట్రాఫిక్ అసిస్టెంట్ గా ఉద్యోగం కల్పించారు అంతేకాకుండా వారిని వివిధ శాఖల్లో సర్దుబాటు చేసే విధంగా చూస్తాము అని ప్రకటించారు ఆరోగ్యశాఖలో సైతం వారికి ప్రతినిత్యం కల్పించే అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. జనరల్ క్రమశిక్షణతో మెలిగితే వారు దరఖాస్తు చేసుకుంటే ఇందిరమ్మ ఇండ్లు అందుబాటులో ఉన్న డబుల్ బెడ్ రూమ్ సైతం వాళ్లకు కేటాయించి వారికి సమాజంలో సమచిత గౌరవం లభించేలా చేస్తామని సీఎం ప్రకటించారు. అంతేకాకుండా నగరంలో ట్రాఫిక్ మరియు హైదరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని. పట్నాన్ని ఎవరైనా ఆగం చేద్దామని చూస్తే ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించమని సీఎం ప్రకటించారు. పత్రికలలో వస్తున్న కథనాలకు ముఖ్యమంత్రి స్పందించి వాటికి పరిష్కారం చూపిస్తూ ఉండడం శుభపరిణామం అని నేటిజెన్లు కామెంట్ చేస్తున్నారు. ఏదైనా సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తే దానికి కచ్చితంగా పరిష్కారిస్తారని అనే నమ్మకం కలిగింది అని నేటీజన్లు భావిస్తున్నారు.



## ప్రపంచం ముంగిట మరో పెనుముప్పు

- దడపుట్టిస్తున్న బ్లీడింగ్ ఐ వైరస్..
- 15 రోజుల్లో 150 మంది మృత్యువాత
- చికిత్సలేక ఇళ్లలోనే చనిపోతున్న జనాలు

**న్యూఢిల్లీ,**
ప్రపంచ దేశాలు 'బ్లీడింగ్ ఐ వైరస్' మహమ్మారికి గజగజ వణకుతున్నాయి. ప్రస్తుతం ఆఫ్రికాను వేధిస్తున్న ఈ వైరస్ అక్కడి నైరుతి కాంగోలో తొలిసారి బయటపడింది. ఈ అంతుచిక్కని వ్యాధి -మిగతా 2 లో

## విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే
# ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

- దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకం
- దళిత బంధు పెంచి ఇస్తామంటూ హామీ ఇచ్చి మోసం
- అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, 6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**
అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి ) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. "అంబేద్కర్ వారసత్వం, లెగసీ సమాజానికి తెలియకూడదనే దురుద్దేశంతో, అంబేద్కర్ వ్యతిరేక ఆలోచనా విధానంతో ఆయన వర్ధంతిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం లేదు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం పూలమాల కూడా -మిగతా 2 లో



## నేటి నుంచే సిఎం కప్ - 2024 ప్రారంభం

- గ్రామస్థాయి పోటీలు డిసెంబర్ 7 నుంచి 8వ తేదీలో
- జిల్లాస్థాయి పోటీలు డిసెంబర్ 16 నుంచి 21 వరకు

**హైదరాబాద్,**
తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు సి.ఎం. కప్ - 2024 రాష్ట్రములో నిర్వహిస్తున్నామని నిజామాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జే. -మిగతా 2 లో

# పోలీస్ శాఖ పై రేవంత్ సర్కార్ వరాల జల్లు..

(మొదటి తరువాయి)

విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్పూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్చను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్చను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాద్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హోం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హోం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హోం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునీకీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

# విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

(మొదటి తరువాయి)

వెయ్యట్లేదు. దళితులందరికీ సమాజంలోని ప్రజలందరికీ స్పూర్తినిచ్చే అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలి. దీని వెనుక ఉన్న లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలి. కేవలం కాంగ్రెస్ హై కమాండ్ ఉద్దేశాలతోనే అంబేద్కర్ విగ్రహానికి అవమానం చేస్తున్నారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "ప్రకాష్ అంబేద్కర్ చేత ప్రారంభించిన మహా విగ్రహానికి ఎందుకు అవమానం చేస్తుంది? తాళాలు వేసి బంధించి కనీసం శుభ్రపరచకుండా ఎందుకు పెట్టింది. బీఆర్ఎస్ పైన అక్కసు ఉంటే దానిని అంబేద్కర్ విగ్రహం పైన ఎందుకు చూపిస్తున్నారు. అంబేద్కర్‌కు నివాళులు అర్పించకుండా అడ్డుకుంటుంది మమ్మల్ని కాదు అంబేద్కర్ వారసులను అంబేద్కర్ ఆలోచన విధానాన్ని. అంబేద్కర్‌కి నివాళులు అర్పించాలనే ఇంగిత సంస్కారం లేని కుసంస్కారి రేవంత్ రెడ్డి. ప్రపంచం అబ్బురపడిన మహా మేధావి అంబేద్కర్ గారిని స్మరించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికక్కడో విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో దేశానికి ఒక గొప్ప సందేశం ఇచ్చేలా ఏర్పాటు చేసుకున్న 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం పైన ప్రభుత్వం కావాలని నిర్లక్ష్యం వహిస్తున్నది" అని కేటీఆర్ అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానానికి అంబేద్కర్ విగ్రహానికే కాదు దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది. దళిత బంధు పెంచి ఇస్తామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేసింది. దళిత బంధు చెక్కులను రద్దుచేసి వారి జీవితాలను మారకుండా చేస్తున్నది. పేద దళిత గిరిజన బహుజన బిడ్డలను ఉన్నత చదువుల కోసం గత ప్రభుత్వం విదేశాలకు పంపిస్తే%ఆ% ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఓర్వలేక వారి ఓవర్సీస్ స్కాలర్షిప్పులను నిలిపివేశారు. తెలంగాణ బిడ్డలు విదేశాల్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల విద్యార్థులను మేము ఎవరెస్ట్ ఎక్కిస్తే, ఈ ప్రభుత్వం వారిని పాడె ఎక్కిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వివక్షను చేతగానితనాన్ని దాచిపెట్టడం కోసమే భారత రాష్ట్ర సమితి చేపట్టిన గురుకుల బాటను అడ్డుకుంది" అని కేటీఆర్ తెలిపారు. "ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి నాయకుల పైనా కేసులు పెట్టింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షకుని మాదిరిగా పోజులు కొడుతూ దేశంలో తిరుగుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో తమను అడ్డుకున్న పోలీసుల పైన ఉక్రోషం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, అదే హోదాలో ఉన్న ఎమ్మెల్యేలను శాసనసభ పక్ష నేతలను తెలంగాణ పోలీసులు అడ్డుకున్న విషయాన్ని గుర్తించాలి. తమ సొంత కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా నియంతృత్వంగా వ్యవహరిస్తున్న తీరుని గుర్తించాలి. నిజంగానే రాహుల్ గాంధీకి రాజ్యాంగం పైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు పైన సద్బుద్ధి ప్రసాదించాలని సూచించాలి" అని కేటీఆర్ అన్నారు. "రానున్న అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి. 11 నెలల కాలంలో ఈ రాష్ట్రం సబ్బండ వర్గాలకు చేసిన అన్యాయాలను ప్రశ్నిస్తాము. లగచర్ల అంశం నుంచి మొదలుకొని రాష్ట్రంలో కొనసాగుతున్న ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలులో వైఫల్యం, వ్యవసాయ రంగ సంక్షేమం, ప్రతి అంశం పైనా, ప్రజా సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాము. మా పార్టీ అధ్యక్షులు తెలంగాణ ప్రధాత కేసీఆర్ గారి పైన కాకికూతలు కారుకూతలు మానకుంటే ముఖ్యమంత్రి కి ముఖ్యమంత్రి పదవికి కూడా గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇదే ముఖ్యమంత్రి సోనియాగాంధీని అడ్డగోలుగా దూషించిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. రేవంత్ రెడ్డి నోటి తీరు మార్చుకుంటేనే ఆయన పదవికి గౌరవం దక్కుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. తమ ప్రవర్తనతో పదవులకు వ్యక్తులకు గౌరవం వస్తుంది. కానీ అడుక్కుంటే కాదని రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా%ఆ% కాంగ్రెస్ తల్లి విగ్రహమా%ఆ% చెప్పాలి" అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినప్పుడు విగ్రహాల రూపులు చరిత్రను మారుస్తామంటే ఎవరూ ఒప్పుకోరు. ఉద్యమకాలంలో సబ్బండ వర్గాలు, కవులు, కళాకారులు, మేధావులు అంతా కలిసి తెలంగాణ పరిస్థితిలకు అనుగుణంగా సంస్కృతికి అనుగుణంగా రూపం ఇచ్చిన తల్లి విగ్రహమే తెలంగాణ తల్లి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలను దాటుకొని ఒక దేవతను ఊరేగించిన మాదిరి తెలంగాణ తల్లి విగ్రహ స్థాపన చేశాం. రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపు మారుస్తానని తెలంగాణ చరిత్రను మారుస్తానని నీచమైన మనస్తత్వంతో ఈ కుటిల ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఇందిరాగాంధీ భరతమాత విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తర్వాతి ప్రభుత్వాలు మార్చాయా?

# ప్రపంచం ముంగిట మరో పెనుముప్పు

(మొదటి తరువాయి)

కాంగోలోని క్వాంగో ప్రావిన్సులో మారణహోమాన్ని సృష్టిస్తుంది. కేవలం 15 రోజుల్లో దాదాపు 150 మందిని పొట్టనబెట్టుకుంది. దీంతో ఆ దేశ ఆరోగ్య అధికారులు హెల్త్ ఎమర్జెన్సీ జారీ చేశారు. నవంబర్ 10 నుంచి నవంబర్ 25 మధ్య కాంగో ప్రావిన్స్‌లోని పాంజీ హెల్త్ జోన్‌లో ఈ మరణాలు సంభవించాయి. అంతుచిక్కని మరణాలను గల కారణాలను అన్వేషించడానికి రోగుల నుంచి నమూనాలు సేకరించేందుకు ఒక వైద్య బృందం పాంజీ హెల్త్ జోన్ చేరుకుంది. అక్కడి ప్రాంతీయ ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా ప్రకారం. దీని అనారోగ్య లక్షణాలు ఫ్లూని పోలి ఉన్నట్లు తెలిపారు. రోగుల్లో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, దగ్గు, రక్తహీనత వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. దీనికి చికిత్స అందుబాటులో లేకపోవడంతో అనేక మంది రోగులు



తమ ఇళ్లలోనే మృత్యువాత పడుతున్నారు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని ఆరోగ్య అధికారులు సమస్యాత్మక ప్రదేశాల్లో జనాల అనారోగ్యంపై నిఘా ఉంచారు. ఇది అంటువ్యాధని, మృతదేహాల దరిదాపుల్లోకి కూడా ఎవ్వరూ రావొద్దంటూ అక్కడి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఇక్కడి ఆరోగ్య సమస్యను పరిష్కరించడానికి, వైద్య సామాగ్రిని సరఫరా చేయాలని ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా దేశీయ, విదేశీ భాగస్వాముల సహాయం కోరారు. రోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. స్థానిక ఎపిడెమియాలజీ ప్రకారం, ఈ వ్యాధి మహిళలు, పిల్లలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొంది. మరణాల సంఖ్య వేగంగా పెరుగుతోందని, ఒక్క నవంబర్ 25వ తేదీన దాదాపు 67 మరణాలు నమోదైనట్లు అక్కడి ఆరోగ్య అధికారులు వెల్లడించారు. చైనా నుంచి శరవేగంగా ప్రపంచ దేశాలకు ప్రయాణించిన కోవిడ్ -19 వ్యాప్తితో కోట్లాది మంది ప్రాణాలు వదిలారు. కాంగోలో విజృంభిస్తున్న ఈ కొత్త వైరస్‌ను కట్టడి చేయకుంటే మరోమారు ప్రమదం ముంచుకొచ్చే అవకాశం ఉందని ప్రపంచదేశాలు ఆందోళన చెందుతున్నాయి.

## గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదు

(మొదటి తరువాయి)

జరిపిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించినట్లయింది. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని కొంతమంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరారు. అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును అభ్యర్థులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. పిటిషనర్లు మెయిన్స్‌కు క్వాలిఫై కానందున మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాల్సిన అవసరం లేదని తెలిపింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని ధర్మాసనం పేర్కొంది. కోర్టుల నిర్ణయంతో నియామకాల్లో జాప్యం జరుగుతుందని తెలిపింది. మెయిన్స్ నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వానికి పచ్చజెండా ఊపింది

## అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన

(మొదటి తరువాయి)

భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్నారు.ప్రజాపాలన పండుగలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. లక్షల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మీకు ప్రజలు మళ్లీ అధికారం ఇస్తారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ చెబుతున్నారని, కానీ రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబం చేసిన త్యాగం తెలుసా? అని ప్రశ్నించారు. వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిందన్నారు. తెలంగాణ కోసం కేటీఆర్ చేసిన త్యాగం ఏమిటో చెప్పాలని నిలదీశారు. భూములు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ కుటుంబం అడ్డంగా దోచుకుందని ధ్వజమెత్తారు..

## ఈ నెల 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

(మొదటి తరువాయి)

చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరఫున ఆహ్వానిస్తామన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

## డాలర్ స్థానంలో వేరే కరెన్సీనిఉపయోగించే దేశాలపై పన్నులు

(మొదటి తరువాయి)

ఉపయోగించే దేశాలపై పన్నులు పెంచుతామని చెప్పారు. అమెరికాకు ఆ దేశాలు ఉత్పత్తి చేసే వస్తువులపై పన్నులు 100 శాతం పెంచుతామని స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాల ప్రయత్నాలను తాము ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటామని, డాలర్‌కు దూరంగా జరిగే దేశాలకు అమెరికా ఆర్థిక వ్యవస్థలో చోటుండదని హెచ్చరించారు. అమెరికాకు ఎగుమతుల విషయం మర్చిపోవాల్సి వస్తుందని వివరించారు. అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ దేశాల సదస్సులో అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌కు బదులుగా స్థానిక కరెన్సీ వాడాలని నిర్ణయించాయి. దీనివల్ల స్థానిక కరెన్సీ బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డాయి. ఈ సమావేశంలో ఈజిప్ట్, ఇరాన్, యూఏఈ ఈ ప్రతిపాదనకు అంగీకారం తెలిపాయి. ఓ డిక్లరేషన్‌పై బ్రిక్స్ దేశాలు సంతకం చేశాయి. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ ఇండియా సహా బ్రిక్స్ దేశాలకు హెచ్చరికలు జారీ చేశారు.

## నేటి నుంచే సిఎం కప్ - 2024 ప్రారంభం

(మొదటి తరువాయి)




ముత్తన్న తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనేవారు వెబ్ పోర్టల్ నందు తప్పక తమ పేర్లు, ఇతర వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహిస్తున్న సి.ఎం. కప్ - 2024 లో భాగంగా నిజామాబాద్ జిల్లా గ్రామస్థాయి పోటీలు డిసెంబర్ 7 నుంచి 8వ తేదీలో రెండు రోజుల పాటు జరుపుతారు. గ్రామ పంచాయతీస్థాయి క్రీడలు, 1. అథ్లెటిక్స్, 2. ఫుట్బాల్, 3. కబడ్డీ, 4. కోకో, 5. వాలీబాల్, 6. యోగా విభాగాల కింద నిర్వహిస్తారు. విజేతలను మండల స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. మండల స్థాయి, నిజామాబాద్ మున్సిపాలిటీ స్థాయిలో డిసెంబర్ 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు (03 రోజులు) నిర్వహిస్తారు. జిల్లాస్థాయి పోటీలు డిసెంబర్ 16 నుంచి 21 వరకు ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు ఏడు రోజుల పాటు హైదరాబాద్‌లో జరిగే క్రీడలకు పంపనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు వారికి ఆసక్తి ఉన్న క్రీడలో పాల్గొనేందుకు అనే వెబ్ పోర్టల్ నందు క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రం, పదో తరగతి మెమో, ఆధార్ కార్డు తప్పనిసరిగా వెబ్ పోర్టల్లో అప్లోడ్ చేసుకోవాలని నిజామాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జే. ముత్తన్న తెలిపారు. ఇతర వివరాలకు 97011 77144, 98667 70889, 78159 57048 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాగలరు.

## ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



ఆమనగల్లు, డిసెంబర్ 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

ఆమనగల్లు మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో ప్రాంగణంలో అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వగ్గు మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో అడుగులు వేయాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని మరియు తమ హక్కులను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దేవేందర్, ప్రధాన కార్యదర్శి ఏనుముల రమేష్, ప్రచార కార్యదర్శి హఫీజ్, నాయకులు సుభాష్, మల్లేష్, కృష్ణ, మైసయ్య, మలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



కడ్తాల్, డిసెంబర్ 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

స్థానికంగా ఉంటూ, ప్రజల కోసం పునరాయుష్మృతమైన ఎర్రోళ్ల రాఘవేందర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎర్రోళ్ల రాఘవేందర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రజలను ప్రోత్సహించి, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన పదవులు కాదు, ప్రజా శ్రేయస్సే ముఖ్యమని వివరిస్తూ, స్థానిక యువతను సంఘటనలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ గారు పాల్గొన్నారు. వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు శిలివేరు మధవులు, పోతగళ్ళ మురళీ, కావలి కుమార్, కావలి శ్రీధర్, కర్రే సిద్ధార్థ, గణేష్, నితిన్, శివ, కార్తీక్ తదితర యువకులు, నాయకులు, విద్యార్థులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి





వనపర్తి,6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):

వనపర్తి పట్టణంలో శుక్రవారం పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. ఈరోజు గంధం రాజు కూతురు అక్షిత వివాహం చావళ్ళనాగరాజు కుమారుడు హంసత్ తో లక్ష్మి పద్మావతి గార్డెన్ నందు జరిగింది. ఈ వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా వేముల.బాలిశ్వర్ కూతురు వివాహం అభిలాష్ తో ఆర్.జి గార్డెన్ నందు జరిగింది. ఇట్టి వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆర్.బి ఆంజనేయులు కుమారుణ్ణి నిశ్చితార్థం డాక్టర్ శిరీష తో కళ్యాణ సాయి గార్డెన్ లో జరిగింది ఇట్టి శుభకార్యానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

## కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలలో హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ సూరారం గ్రామ పరిధిలో కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలలో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి జెండా ఆవిష్కరించి, పరిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.హన్మంత్ రెడ్డి, గృహజ్యోతి పథకం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు పేద ప్రజలకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మాజి కార్పొరేటర్ పాలకృష్ణ, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, వెంకటేష్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆగదు



ఆమనగల్, డిసెంబర్ 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

ఎస్సీ వర్గీకరణ ఆగదని, నాడు రాజ్యాంగ రచన ఆగలేదని, ఇదీ అంతేనని మాలల్లో మనువాదులు పెరిగిపోయారని మబ్బు సాయన్న మాదిగ అన్నారు. ఆమనగల్ మండల కేంద్రంలో మల్లెపోగు మల్లేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మబ్బు సాయన్న మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలపై ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్నారని తెలిపారు సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని హామీ ఇచ్చిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల్లో ఉన్న 59 కులాలకు ఏబిసిడి వర్గీకరణ చేస్తామని, కొత్త పాత ఉద్యోగ నోటిఫికేషన్లలో రిజర్వేషన్లు కల్పిస్తామని, ప్రత్యేక ఆర్డినెన్స్ తెచ్చి విద్య, ఉద్యోగ, సాంఘిక సంక్షేమ రంగాలలో మాదిగ, మాది ఉపకులాల విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నా ఎస్సీ వర్గీకరణ అంశం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేయడం సిగ్గుచేటుగా భావిస్తున్నామని, మాదిగలపై ప్రేమ ఉంటే చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ చేసి, ఎస్సీల్లో ఉన్న 59 కులాలకు రిజర్వేషన్లు ఏబిసిడి వర్గీకరణ చేసిఅన్ని రంగాలలో జనాభా దామాశిక ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాబ్బు రామరాజు మాదిగ, మాజీ కౌన్సిలర్ కల్వకుర్తి, సుబ్బ నాగేష్ మాదిగ, కాటిక రామస్వామి, తుడుం కిరణ్ మాదిగ, వోగ్గు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా.

**- నాగర్ కర్నూల్ పార్లమెంట్ అడ్ హ కమిటీ సభ్యులు అండేకార్ యాదిలాల్**



వెల్దండ,6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):

టిడిపి సభ్యత్వంతో కార్యకర్తలకు గుర్తింపు తోపాటు భరోసా లభిస్తుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అడ్ హ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాది అండేకార్ యాదిలాల్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలో టిడిపి సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై సభ్యత్వాలను నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తరువాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పార్టీని ముందుకు నడిపించి తెలుగుదేశం పార్టీని ముందంజలో ఉంచారన్నారు. దేశంలోనే టిడిపి బలమైన పార్టీగా ఎదిగిందన్నారు. ప్రతి కార్యకర్త సభ్యత్వ రుసుం మొత్తం తిరిగి కార్యకర్తలకు లబ్ది చేకూరే విధంగా యువనేత నారా లోకేష్ సరికొత్తగా ఆలోచించి ఇన్సూ రెన్సు పథకాన్ని ప్రవేశ పెట్టారని ఆయన తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్య కర్తలకు గతంలో ఇచ్చిన రూ 2లక్షల పరిహారం రూ. 5 లక్షలకు పెంచారని ఆయన అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యకర్తలకు కొండంత భరోసా కల్పిస్తుందని,ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.నియోజక వర్గం లోని టిడిపి కుటుంబ సభ్యులందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. నాయకులు, కార్యకర్తలు సభ్యులందరూ కలిసి సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వజ్ర లింగం, తిమ్మయ్య, సింహారెడ్డి, బిక్య నాయక్, కాలే శివ, శ్రీనివాస్, మురలీధర్ తదితరులున్నారు.

# వడ్డెర కులస్తులను బీసీ ఏ నుండి ఎస్టీలుగా మార్చాలి

- రాష్ట్రంలో మొత్తం 30 లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారు
- రక్తం చింది రాళ్లు కొట్టే జాతి వడ్డెర జాతి
- అన్ని రంగాలలో చాలా వెనుకబడి ఉన్న జాతి వడ్డెర జాతి
- బ్రిటిష్ కాలంలో బ్రిటిషర్లను ఎదిరించినందుకు వడ్డెర కులాన్ని క్రిమినల్ ట్రైబ్స్ గా ముద్ర వేశారు
- దేశంలోని 14 రాష్ట్రాల్లో వడ్డెర కులస్తులు ఎస్సీ ఎస్టీలుగా పరిగణింప పడుతున్నారు
- ఎస్టీలుగా మారితే సామాజిక న్యాయం, ఆర్థిక ఎదుగుదల, విద్యా వృద్ధి జరుగుతుందని డిమాండ్







షాద్ నగర్,డిసెంబర్ 06(నీలగిరి ఎక్స్ ప్రెస్):

తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు పిలుపు మేరకు వడ్డెర ఎస్టి సాధనకై ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా ఈ రొజు షాద్ నగర్ నియోజవర్గం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ మాట్లాడుతూ అణగారిన తెలంగాణ వడ్డెర నవ్య తెగ గత 44 సంవత్సరాలుగా ఎస్టి డిమాండ్ కోసం పోరాడుతున్నాము. జిల్లా ఉపాధ్యక్షుడు డెరంగుల కృష్ణయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీ లో చేర్పిస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో గౌరవ శ్రీ రాహుల్ గాంధీ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ 2023 మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు ఇస్తానని మేనిఫెస్టోలో పొందుపరిచారు. గతంలో జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కులాన్ని ఎస్టీలుగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షుడు డెరంగుల కృష్ణయ్య, జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు దండుగుల ఆంజనేయులు, పరుఖ్ నగర్ అధ్యక్షుడు అలకుంట హన్మంతు, కంసాంన్ పల్లి అధ్యక్షుడు డెరంగుల యాదయ్య, సంపంగి అంజనేయలు, యస్ యాదయ్య, వల్లెపు రమేష్, పల్లపు రాజు, పి శ్రీనివాస్, రాములు అశోక్ ఏ రాజు యస్ కృష్ణ, సంపంగి రామకృష్ణ, డి రమేష్ పి రవింద్రర్ నర్సింహ్మా రమేష్ కృష్ణ జంగయ్య పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు భారతరత్న అంబేద్కర్ కు ఘన నివాళులు....

హైదరాబాద్, డిసెంబర్ 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్):

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తాత మధుతో కలిసి రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర పార్టీ జిల్లా అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు తాతా మధు, ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం తదితర ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలజల్లి ఘనంగా నివాళులర్పించారు, దేశానికి



ఆయన చేసిన సేవల్ని కొనియాడారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు"జై భీమ్ జై భీమ్", "జై తెలంగాణ జైజై తెలంగాణ", "జోహార్ డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జోహార్ జోహార్ జోహార్", "సాధిస్తాం సాధించిన డాక్టర్ బీ. ఆర్.అంబేడ్కర్ ఆశయాలను సాధిస్తాం" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం, బెల్లం వేణు, గుండ్లపల్లి శేషగిరిరావు, పగడాల నరేందర్, సుబ్బారావు, లింగబోయిన సతీష్, ఉమా మహేశ్వర్, భారతమ్మ సంస్థ అంబేడ్కర్ చిత్రపటానికి ఆంజలి ఘటించారు.

# లాభాల బాటలో ఆర్టీసీ

-రూ.69 లక్షల నుంచి రూ.11 కోట్ల రూపాయలకు చేరిన వనపర్తి డిపో ఆదాయం
-ఆర్టీసీ ఉద్యోగుల యూనియన్లను రద్దుచేసి ఉన్న ఆస్తులను తెగినమ్మిన చరిత్ర బి ఆర్ ఎస్ పాలకులదని
-వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి




**వనపర్తి, 6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ ప్రభుత్వంలో లాభాల బాటలో ఆర్టీసీ నడుస్తుందని 69 లక్షల నుంచి 11 కోట్ల వరకు వనపర్తి డిపో ఆదాయం పెరిగిందని ప్రజా పాలన ఉత్సవాలలో భాగంగావనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ పాలనలో అంతంత మాత్రమ ఆదాయంతో అవస్థలు ఎదుర్కొన్న ఆర్టీసీ నేడు నేడు కోట్ల రూపాయల ఆదాయంతో ముందుకు దూసుకుపోతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహించిన విజయోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ ఆస్తులను తెగ నమ్మి సొమ్ము చేసుకున్నారు తప్ప ఆర్టీసీ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయలేదని ఎమ్మెల్యే విమర్శించారు తమ కష్టాలు చెప్పుకునేందుకు కూడా వీలు లేకుండా యూనియన్లను రద్దుచేసి నియంత పాలన కొనసాగించారని దుయ్యబట్టారు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలోనే ఆర్ టీ సి కోట్ల రూపాయల లాభాలను గడుస్తోందని ఆయన అన్నారు ఆర్ టీ సి లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని నిరుపేద కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు వనపర్తి డిపో నుంచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేసేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ఈ క్రమంలోనే ఆర్టీసీలో కొత్తగా కొనుగోలు చేసే బస్సులను మహిళా సంఘాల భాగస్వామ్యంతో కొనుగోలు చేస్తుందని ఆయన వివరించారు అదేవిధంగా ఆర్టీసీలో వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేసి సేవలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు ఆర్టీసీ కార్మికులకు ఎలాంటి సమస్యలు లేకుండా కడుపులో పెట్టి చూసుకునేందుకు నియోజకవర్గంలో నేనున్నానని ఎలాంటి సమస్యలను తన దృష్టికి తీసుకురావాల్సిందిగా ఎమ్మెల్యే కార్మికులకు సూచించారు కార్యక్రమంలో వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు జయసుధ మధుగౌడ్, చీర్ల సత్యం సాగర్, విభూది నారాయణ, డిపో మేనేజర్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రీష్మ, శ్రేయస్ రెడ్డిల వివాహం

వధూ వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత..




**షాద్ నగర్,డిసెంబర్ 06(నీలగిరి ఎక్స్ ప్రెస్):** షాద్ నగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు కీర్తిశేషులు ఎల్లారెడ్డి కుమారుడు రవీందర్ రెడ్డి కుమార్తె గ్రీష్మరెడ్డి, శ్రేయస్ రెడ్డిల వివాహం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్ లోని హస్తినాపూర్ జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత..

# నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



**ఆమనగల్, డిసెంబర్ 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** పాఠశాల విద్యాభివృద్ధి కోసం 18 సంవత్సరాలుగా తమ నైపుణ్యాలు మరియు కృషిని అందిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు, వారి ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వానికి పలు డిమాండ్లు వినిపిస్తున్నారు. ప్రధానంగా ఉద్యోగుల రెగ్యులర్ చేయడాన్ని కోరుతున్న వీరు, జీవిత భీమా, ఆరోగ్య భీమా మరియు పదవి విరమణ బెనిఫిట్స్ వంటి సౌకర్యాలను కల్పించాలని అభ్యర్థిస్తున్నారు. గతంలో వరంగల్ జిల్లాలో జరిగిన నిరసన సందర్భంగా గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత సచివాలయం లో ఈ డిమాండ్లను నెరవేర్చుతామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని వారు తెలిపారు. అనేక సార్లు గౌరవ సీఎం కి మరియు ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేసినా హామీ అమలు కాలేదు. ఈ నేపథ్యంలో, తమ హక్కులను సాధించుకునే క్రమంలో, డిసెంబర్ 6, 7, మరియు 9 తేదీలలో నిరసన దీక్షలు చేపట్టాలని, అలాగే డిసెంబర్ 10, మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నిరవధిక సమ్మెకు వెళ్తామని అమంగల్ మండల విద్యాధికారికి తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు.

# సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలని వినతి

-సానుకూలంగా స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్



**వనపర్తి,6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):** హైదరాబాద్ లో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని మినిస్టర్ క్వార్టర్స్ లో సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. అతి తొందరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్టీఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# చీటికిమాటికి అరెస్టులు సరికాదు మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**కడ్తాల్,6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** అధికారం చేతిలో ఉందని చీటికిమాటికి బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడం సరికాదని రాష్ట్ర ఎల్ హెచ్ పిఎస్ ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని మండిపడ్డారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నాయకులను వరుసగా అరెస్టు చేస్తున్నారని ఫైరయ్యారు. ప్రతిపక్షాల పైన కాకుండా పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి పోలీసులతో పాలనను కొనసాగిస్తున్నారని ఫైరయ్యారు. ముందుగా ముఖ్యమంత్రి మా ప్రాంతపు ముఖ్యమంత్రి అయినందుకు గర్వపడ్డామని ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మా ప్రాంత ముఖ్యమంత్రి ని తిడుతుంటే సిగ్గుపడుతున్నామని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలోనే తనను 11 సార్లు అరెస్టు చేశారని మండిపడ్డారు. పనికిమాలిన పనులను మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి తులసి రామ్ శ్వేతాబునాథ్ మాజీ ఎంపిటిసి గోపాల్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ డైరెక్టర్ సేవ్య నాయక్ నరసింహ పాండు అంజి కృష్ణ శ్రీను రమేష్ హెచ్ఆర్ మహేష్ మాదారం మహేష్ మల్లేష్ సురేష్ నాగార్జున రాజు భీమన్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్లో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

**కడ్తాల్,6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని కొంతమంది అంబేద్కర్ ని కొందరివాడిగా చిత్రీకరించడం సరి కాదని తెలిపారు. ఆనాడు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాయకపోయి ఉంటే



నిమ్న జాతి వర్గాలకు గుర్తింపు ఉండేది కాదని సూచించారు. కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ సర్పంచ్ తులసి రామ్ నాయక్ శ్వేతా భూనాథ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు మంగళపల్లి నరసింహ రామచంద్రయ్య పాండు రాములు నాయక్ అంజి కృష్ణ మహే సురేష్ శ్రీను మహేష్ మల్లే శ్రీకాంత్ జగన్ సురేష్ భీమన్ జె డి ఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశయాలను సంపూర్ణంగా అమలు చేయాలి

-అందరివాడు అంబేద్కర్
-స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు గోపీనాథ్

**వనపర్తి,6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** భారత రాజ్యాంగ నిర్మాత భారత ప్రజల భవిష్యత్తుకై అహర్నిశలు కృషిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సంపూర్ణంగా అమలుపరిచే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు కొండోజు గోపీనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశంలో ఎలాంటి వివక్ష లేకుండా భారత రాజ్యాంగం అమలు చేయడానికి హక్కులు కల్పించినప్పటికీ రాజ్యాంగంలోని మార్పులు చేర్పులకు వీలున్నప్పటికీ కొన్ని ఆటంక శక్తులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అడ్డు



తగులుతున్నారని, ఎస్సీ ఎస్టీ బీసీలలో రిజర్వేషన్లు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి అంటే భారత రాజ్యాంగం అమలైన నాటి నుంచి నేటి వరకు కొన్ని కుటుంబాలు మాత్రమే తరాలుగా అనుభవిస్తున్నాయని,నిజమైనపేద ఎస్సీ ఎస్టీ బీసీలకు అంబేద్కర్ ఆశయ ఫలాలు అందడం లేదని, సమ సమాజ నిర్మాణం జరిగి అంబేద్కర్ ఆశయాలు నెరవేరాలంటే కులమతాల కు కాకుండా నిజంగా వెనుకబడిన కుటుంబాలకు, వెనుకబడిన ప్రాంతాలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆనాడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో కూడా ఈ అంశాలు ఉన్నాయన్న విషయాన్ని మన నాయకులు పక్కన పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి జయంతుల సందర్భంగా ఈ విషయాలను ప్రభుత్వానికి గుర్తుచేసే బాధ్యత దేశ పౌరులందరికీ ఉందని ఆయన అన్నారు.

# కల్వకుర్తిలో బీజేపీ భారీ బైక్ ర్యాలీ

ఆమనగల్లు, డిసెంబర్ 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

కాంగ్రెస్ పాలన సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా 2023 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై నిరసనగా కల్వకుర్తిలో బీజేపీ భారీ బైక్ ర్యాలీ నిర్వహించనుంది. ఆమనగల్లు బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రిక సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పీటీసీ కండే హరిప్రసాద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మి ఆరు గ్యారెంటీలలో 66 రోజుల్లో నిరవేరుస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. హరిప్రసాద్ మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక సహాయం, 18 పంచి నిండిన అమ్మాయికి స్కూల్, ఆడబిడ్డ పిల్ల పెళ్లికి తులం బంగారం, లక్షణ సాయిలు, రైతు ఎకరానికి 100 వ్యవసాయ కూలికి 12000 సాయం, పింఛను 2000 నుండి 4000 చేయడం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక హామీలు



ఇచ్చి, వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. ఈ కాంగ్రెసు ఏడాది పాలన వైఫల్యాలు, నెరవేరని హామీలు, మర్చిపోయిన వాగ్దానాలు, అప్రజాస్వామిక, రేవంత్ రెడ్డి నియంతృత్వ, ప్రజావ్యతిరేక పాలనను నిరసిస్తూ ఈ నెల 8న కల్వకుర్తి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నామని, అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పత్రిక సమావేశంలో కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ నర్సింహ్మా, మున్సిపాల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపాల్ అధ్యక్షులు శ్రీకాంత్ సింగ్, కౌన్సిలర్లు విజయ్ కృష్ణ, లక్ష్మణ్, చెన్నకేశవులు, వెంకటయ్య, మండల అధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రీష్మ, శ్రేయస్ రెడ్డిల వివాహం

వధూ వరులను ఆశీర్వదించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి,



షాద్ నగర్ ,6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

షాద్ నగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు కీర్తిశేషులు ఎల్లారెడ్డి కుమారుడు రవీందర్ రెడ్డి కుమార్తె గ్రీష్మరెడ్డి, శ్రేయస్ రెడ్డిల వివాహం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్ లోని హస్తినాపూర్ జిఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి,

# విగ్రహంపై వివాదం.. అప్పుడు.. ఇప్పుడు అసలు తేడాలివే..

హైదరాబాద్,6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్

:తెలంగాణ తల్లి విగ్రహంపై రాజకీయ వివాదం నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న విగ్రహం రూపాన్ని మారుస్తూ.. కొత్త విగ్రహాన్ని ఈనెల9వ తేదీన ఆవిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య కొద్దిరోజులుగా మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దొరసానిలా రూపొందించారని కాంగ్రెస్ విమర్శిస్తుంటే.. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని, దీనిలో భాగంగా తెలంగాణ తల్లి రూపాన్ని మార్చాలనే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఓ సాధారణ మహిళలా తెలంగాణ తల్లిని రూపొందిస్తున్నామని కాంగ్రెస్ చెబుతుండగా.. తెలంగాణ తల్లి రూపం ధనిక మహిళగా ఉంటే వచ్చే నష్టం ఏమిటని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. మరో మూడు రోజుల్లో కొత్త తెలంగాణ తల్లి రూపాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో కొత్త విగ్రహానికి సంబంధించిన రూపం బయటకు వచ్చింది. ఓ సాధారణ మహిళను తలపించేలా విగ్రహం ఉండగా.. గత విగ్రహానికి ప్రస్తుత విగ్రహానికి పోలికల్లో ఎన్నో తేడాలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విగ్రహం రూపాలను




మార్చడం సరికాదని బీజేపీ అంటోంది. ఇటీవల తెలంగాణ గేయం విషయంలోనూ వివాదం నెలకొన్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం పాత గేయం స్థానంలో కొత్త గేయాన్ని తీసుకొచ్చింది. తాజాగా తెలంగాణ తల్లి విగ్రహం విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం గత రూపాన్ని మారుస్తూ ఓ సాధారణ మహిళ రూపాన్ని తలపించేలా కొత్త రూపాన్ని రూపొందించింది.

**-అప్పటికీ.. ఇప్పటికీ తేడాలివే..**

పాత తెలంగాణ తల్లి విగ్రహంలో తెలంగాణ తల్లి జరీ అంచు పట్టు చీర ధరించగా.. కొత్త విగ్రహంలో పసుపు పచ్చ అంచుతో ఆకుపచ్చ చీర ధరించి ఉంది. పాత విగ్రహంలో తలకు కిరీటం, చేతిలో బతుకమ్మ ఉండగా.. కొత్త విగ్రహంలో కిరీటం, చేతిలో బతుకమ్మ లేదు. గత విగ్రహంలో తెలంగాణ తల్లి చేతికి బంగారు గాజులు ఉండగా, ప్రస్తుతం మట్టి గాజులు ధరించి తెలంగాణ తల్లి విగ్రహం కనిపిస్తోంది. గత విగ్రహం రాజమాతలా ఉందనే విమర్శలు రాగా.. కొత్త విగ్రహం సాధారణ మహిళ రూపాన్ని తలపిస్తోంది. పాత విగ్రహంలో వెండి మెట్టెలు, నగలు కిరీటం ఉండగా.. కొత్త విగ్రహంలో మెడలో కంటి ఆభరణం మాత్రమే కనిపిస్తోంది. పాత విగ్రహంలో కుడి చేతిలో మక్క కంకులు ఉండగా.. కొత్త విగ్రహం కుడి చేతిలో అభయ హస్తం కనిపిస్తోంది. పాత విగ్రహంలో ఎడమ చేతిలో బతుకమ్మ ఉండగా.. కొత్త విగ్రహంలో ఎడమ చేతిలో వరి, జొన్న, సజ్జ కంకులు ఉన్నాయి. రెండు విగ్రహాల రూపాలకు స్పష్టమైన తేడా కనిపిస్తోంది..

# సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**- మంచిరెడ్డి కిషన్ రెడ్డి**





రంగారెడ్డి జిల్లా 06 డిసెంబర్ ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి. అంబెడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు , ఇబ్రహీంపట్నం మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని మంచిరెడ్డి కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో BRS నాయకులు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**-రాజ్యాంగంతోనే దేశానికి దశదిశ**

**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా పూలమాలలతో నివాళులు...**

**-హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత**

తలకొండపల్లి,6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)



తలకొండపల్లిలోని అంబేద్కర్ భవనం వద్ద ఉన్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశంలో పాలన వ్యవస్థ సరైన పద్ధతిలో నడవాలంటే పునాదుల లాంటి అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని అనుసరించాల్సిందేనని ఆయన అన్నారు సబ్బండ జాతులు వర్గాలకు సమానమైన హక్కులు సమకూర్చి భారత రాజ్యాంగంలో పొందుపరిచి మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు.భారత రాజ్యాంగం కాపాడుకోవడం కోసం అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, ఆమనగల్ ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,శతాబ్ది టౌన్‌షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు వివిధ గ్రామాల సర్పంచ్‌లు వార్డు సభ్యులు నాయకులు కాంగ్రెస్ నేతలు తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

మునుగనూర్, తొర్రూరు లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్త గా, రాజకీయ నేతగా , సంఘ సంస్కర్తగా భారత దేశానికి ఎన్నో సేవలను అందించారని ప్రజలకు మత స్వేచ్ఛా, అంటరాని తనం నిర్మూలన తోపాటు వ్యక్తిగత స్వేచ్ఛా పౌర స్వేచ్ఛ, మహిళలకు విస్తృతమైన ఆర్థిక మరియు సామాజిక హక్కుల కోసం వాదించిన వారిలో అంబేద్కర్ అందరికి స్ఫూర్తి అని అన్నారు. అంబేద్కర్ భావితరాలకు కూడా ఒక గొప్ప స్ఫూర్తి దాయకుడని అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరు ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి , తుర్కయాంజల్ మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి , వైస్ చైర్మన్ గుండ్ల పల్లి హరిత దన్ రాజ్ గౌడ్, పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్ కౌన్సిలర్ లు ప్రజా ప్రతినిధులు , అధికారులు,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ముందస్తు అరెస్టులు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 06 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)

మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు గారిని మరియు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమంగా అరెస్టు కి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ చలో ట్యాంక్ బండ్ పిలుపు నిచ్చిన విషయం తెలిసిందే . ఈ మేరకు బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కొని రాజు, బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి. రాజ్ కుమార్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీష్, %దీ=వా% పార్టీ 6వ వార్డు అధ్యక్షులు సోప్పరి కరుణాకర్, చిన్నిలి రాజ్ తారక్, నేనావత్ జలెందర్, అనిరెడ్డి నాని, శ్రావణ్, ను ముందస్తు అరెస్ట్ చేసి, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# అంబెడ్కర్ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ



**షాద్ నగర్,డిసెంబర్ 06(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దాదాసాహెబ్ బి ఆర్ అంబెడ్కర్ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గం మొగలిగిద్ద గ్రామం చౌరస్తా లో బిఆర్ఎస్ యువ నాయకుడు గుట్ట రాజు అధ్యర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా గుట్ట రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహానేత, అసమానతలు లేని సమాజం కొరకు పరితపించిన మహా మేధావి డాక్టర్ అంబేద్కర్ అని భారతదేశానికి దశ, దిశ చూపెట్టిన గొప్ప నాయకుడని కొనియాడారు.ఈ కొవ్వొత్తుల ర్యాలీ లో యువకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి





**అంబర్‌పేట, డిసెంబర్ 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతరత్న భీమరావు అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు గారితో కలిసి పాల్గొన్న బిజెపి సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ వారితో పాటు నియోజకవర్గంలో ఉన్నారు. కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, వై అమృత, కృష్ణ గౌడ్, శ్యామ్ రాజ్, కెంచే చంద్రశేఖర్, వర్కల శ్రీకాంత్, క్షీరసాగర్, లక్ష్మణ్, మంగి శివ కుమార్, నాగభూషణం చారి, ఎం రవీందర్ గౌడ్, కేబి నర్సింగరావు వి.రమేష్,దయాకర్ యాదవ్, రవి, మైలారం రాజు, యశ్వంత్, రామచంద్ర గుప్త, అడ్వకేట్ కృష్ణ, అయోధ్య రాములు,బాబు ప్రసాద్ సక్సేనా ఇంకా అనేకమంది నాయకులు పాల్గొనడం జరిగింది.

# కొండిబా ఐఏఎస్ టూరిజం స్టాల్ ప్రారంభం.



**హైదరాబాద్, డిసెంబర్,6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
6 నుంచి 8 వరకు ఇండియన్ ఇంటర్నేషనల్ ట్రావెల్ మార్ట్ (ఐఐటీఎం) హైట్స్‌లో జరిగిన ఎగ్జిబిషన్‌లో టూరిజం డైరెక్టర్ జండాగే హనుమంతు కొండిబా ఐఏఎస్ టూరిజం స్టాల్‌ను ప్రారంభించారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**అంబర్ పేట, డిసెంబర్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ లో మహనీయుల చౌరస్తా దగ్గర అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ గారికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగరావు గారు మరియు జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్ గారు డిసిసి ఖైరతాబాద్ జనరల్ సెక్రెటరీ శ్యాంసుందర్ నాయుడు గారు, మరియు సీనియర్ నాయకులు ఆకుల రాజు గారు, జూబ్లీహిల్స్ డివిజన్ లొ ఉన్న వివిధ బస్తీ సంక్షేమ సంఘాల నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు అడ్డాకుల బెంజిమెన్ గారు, ఎండి గౌస్ గారు, బోదాస్ నాగార్జున గారు, గుంజ ఆంజనేయులు గారు, కే. రాములు గారు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 06 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
తుర్కయాంజల్ మున్సిపాలిటీ లో 1, 8, 13, 15, 17, 19 వార్డులో 2 కోట్ల 64 లక్షల రూపాయలతో అనేక అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి . పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజి పనులను పూర్తి చేసి వాటిని ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో మరికొన్ని సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి , తుర్కయాంజల్ మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, పార్టీ ప్రెసిడెంట్ కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్ మరియు మున్సిపల్ కాన్సిలర్లు, అధికారులు రాష్ట్ర జిల్లా బ్లాక్ మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి...

**-ఖైరతాబాద్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శంభుల ఉష శ్రీ శ్రీకాంత్ గౌడ్**





**అంబర్ పేట,6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి అని ఖైరతాబాద్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శంభుల ఉష శ్రీ, శ్రీకాంత్ గౌడ్ అన్నారు . అంబర్ పేట శ్రీ రమణ చౌరస్తాలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**-అనంతరం శంభుల ఉష శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ..**
రాజ్యాంగ నిర్మాత, అణగారినవర్గాల హక్కులకోసం, సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని మహిళాహక్కులకోసం పదవిని త్యాగం చేశారు. అంబేద్కర్ మహానుభావునికి నివాళులర్పిస్తోంది. అంబేద్కర్ చేసిన కృషిని సేవలను కొనియాడుతూ విద్య, రాజకీయ అంశాలు అభివృద్ధికి రెండు చిహ్నాలు అని గుర్తించిన మొదటి వ్యక్తి అంబేద్కర్ అని అతని యొక్క ఆశయాలను సాధించడములో ముందుండి దేశ భవిష్యత్తు లో మమేకం అయినప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళి అవుతుంది అని ప్రతి భారతీయుని బాధ్యతలను ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శంబుల శ్రీకాంత్ గౌడ్, 'ఏ' బ్లాక్ ప్రెసిడెంట్ కుంకుమ రాజేశ్వరరావు, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ స్పోక్ పర్సన్ కోటం అనిల్, కమిటీ సభ్యులు నరేందర, ప్రదీప్, కుబ్బా రావు, శ్రవణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు మ్యాక్స్ సొసైటీ స్టేట్ డైరెక్టర్ గా ఉప్పు పద్మ పటేల్ నియామకం






**సిద్దిపేట, డిసెంబర్ 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మున్నూరు కాపు మహిళా పరస్పర సహకార వినియోగదారుల సొసైటీ లిమిటెడ్ కార్యవర్గ ప్రమాణ స్వీకార సమావేశం గురువారం మధ్యాహ్నం 12 గంటలకు సిద్దిపేట జిల్లా ములుగు విపీజే ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగాయి. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఉప్పు పద్మ పటేల్ స్టేట్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. సిరంశెట్టి అన్నపూర్ణ ఎండోమెంట్ ఆఫీసర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన ఆమె, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పటేల్ చేతుల మీదుగా నియామక ధ్రువపత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమం మున్నూరు కాపు మ్యాక్స్ సొసైటీ ముఖ్య కార్యనిర్వాహ అధికారి పుట్టం పురుషోత్తమరావు పటేల్ ఆధ్వర్యంలో



జరిగింది. ప్రత్యేక అతిథులుగా ఆకుల లలిత, బొమ్మ శ్రీరామ్, చక్రవర్తి, శ్రీ మల్లికార్జున స్వామి, అఖిల భారత మున్నూరు కాపు నిత్య అన్నదానం ట్రస్ట్ కొమురవెల్లి చైర్మన్ డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్, స్వామి వివేక్ పటేల్, గాలి అనిల్ కుమార్, శిరంశెట్టి అన్నపూర్ణ, దూడి ప్రవీణ్ కుమార్, విష్ణు జగత్, ఊస రఘు, కర్ర వెంకన్న, సుంకరి బాలకిషన్, మీసాల చంద్రయ్య పటేల్, రౌతు కనకయ్య, బండి పద్మ తదితరులు పాల్గొన్నారు. డైరెక్టర్ గా నియామకమైన ఉప్పు పద్మ పటేల్, డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ మహిళా డైరెక్టర్ ఉప్పు పద్మ పటేల్ మాట్లాడుతూ, "నాపై నమ్మకంతో ఇట్టి బాధ్యత అప్పగించినందుకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా తెలంగాణ రాష్ట్రంలో ఉండే మహిళలందరికీ ఉంటాయి. ఈ పదవితో నాకు మరింత బాధ్యత పెరిగింది. మహిళలకు ప్రభుత్వం ద్వారా సబ్సిడీ పథకాల ద్వారా పండించిన పంటను నేరుగా మహిళా సొసైటీల ద్వారా కొనుగోలు చేయడానికి నా వంతు బాధ్యత తీసుకొని, సొసైటీని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో, మండలాలలో, గ్రామాలలో పూర్తిస్థాయిలో నిర్వహిస్తానని హామీ ఇస్తున్నాను," అని చెప్పారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 300 మంది పాల్గొన్నారు.

# కరుణించి కాపాడే దైవం ఆ మణికంఠుడు: ఎమ్మెల్యే కెపి. వివేకానంద్...

**కుత్బుల్లాపూర్ ,డిసెంబర్ 06టనీలగిరిఎక్స ప్రెస్**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 – జీడిమెట్ల రుక్మిణి ఎస్టేట్ నందు శంకర్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ " ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ శరనంటూ వచ్చిన ప్రతి ఒక్కరిని కరుణించి కాపాడే దైవం ఆ మణికంఠుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికంఠ, ముద్దాపురం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యసభలో నోట్ల కలకలం 222 సీటు వద్ద రూ. 500 కట్టలు



**న్యూఢిల్లీ, (నీలగిరిఎక్స ప్రెస్ )**
పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎగువ సభ లో భారీగా నగదు పట్టుబడింది. ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద నోట్ల కట్ట లభ్యమైనట్లు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ తాజాగా వెల్లడించారు. సాధారణ భద్రతా తనిఖీల్లో భాగంగా గురువారం సభ వాయిదా పడిన తర్వాత సెక్యూరిటీ సిబ్బంది తనిఖీలు నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.500 నోట్లతో ఉన్న నగదు కట్టను గుర్తించినట్లు చెప్పారు. సీటు నంబర్ 222 నుంచి భద్రతా అధికారులు కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆ సీటు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన ఎంపీ అభిషేక్ మను సింఘ్వీనికి కేటాయించిందిగా గుర్తించినట్లు చైర్మన్ వెల్లడించారు. ఈ అంశంపై విచారణకు ఆదేశించినట్లు ధన్‌ఖర్ వెల్లడించారు. మరోవైపు తాజా ఘటనపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అం శంలో సింఘ్వీ పేరును ప్రస్తావించడంపై మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి.



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 06 టనీలగిరి ఎక్స ప్రెస్**
భారతదేశపు మొదటి న్యాయ శాఖా మంత్రి మరియు భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పించినశ్రీ ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ మరియు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి. స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనరు.

## శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం


**కుత్బుల్లాపూర్ ,డిసెంబర్ 06(నీలగిరిఎక్స ప్రెస్ )**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి వాణి నగర్ లో సాయి స్వామి మరియు రవి స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజా మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం



సందీప్ గౌడ్,మహేష్ గౌడ్,శిరీష,ధనా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో ఇందిరా మహిళ శక్తి సంబరాలు

-తలకొండపల్లిలోని 70సంఘాలకు 9,30,50,000 మంజూరు
-సంబరాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**తలకొండపల్లి,6 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):**తలకొండపల్లి మండలంలోని మహిళ మహిళ సమైక్య భవనంలో శుక్రవారం ఇందిరా మహిళ శక్తి సంబరాలు ఏపీఎం శ్రీదేవి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి **నారాయణ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ....**
మహిళలను వ్యాపార,పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కోటి మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రకటించిందన్నారు.మండలంలోని 70సంఘాలకు 9,30,50,000రుపాయలు ప్రకటించిందన్నారు.ఈ సహాయం వివిధ మార్గాల ద్వారా మహిళలకు ఆర్థిక సాయం అందజేస్తోందనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట నరసింహగీత, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు,కాసు శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల మహిళ సంఘాల అధ్యక్షులు వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు అయా బ్యాంకుల ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు ఉన్నారు.

# టిఆర్ఎస్ఎంఏ మరియు నిసా కుటుంబ సభ్యులకు గోపాల్ రెడ్డి సూచన

**హైదరాబాద్, డిసెంబర్ 6(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
మన సమాజం ఎదుర్కొంటున్న నైతిక మరియు సామాజిక క్షీణతను సూచించే రెండు ఘోరమైన సంఘటనలు నిన్న మన దేశాన్ని కుదిపేశాయని గోపాల్ రెడ్డి అన్నారు .ఆంధ్రప్రదేశ్‌లో, 9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు తమ అధ్యాపకుడిని పాశవికంగా హింసించి, ఆయన ప్రాణాలను తీసిన ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన యువ విద్యార్థుల్లో పెరుగుతున్న హింస, నిరంకుశత, మరియు శిస్సు లోపాన్ని హైలైట్ చేస్తుంది. 2.హైదరాబాద్, తెలంగాణలో, ఓ తల్లి అర్ధరాత్రి సినిమా ప్రీమియర్‌కు తన ఇద్దరు చిన్నారులతో వెళ్లి, అక్కడ జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన భౌతిక వినోదాన్ని కుటుంబ సురక్షిత ప్రయోజనాల కంటే ప్రాముఖ్యం ఇవ్వడం వలన ఏం జరుగుతుందో ఆలోచించడానికి మనల్ని ప్రభావితం చేస్తుంది. ఈ సంఘటనలు చిన్నతనంలోనే హింసాత్మక పట్ల నిర్లక్ష్యం మరియు అనుచిత కంటెంట్‌కు మించిన ప్రేరణ ఎలా ఉంటుందో వెల్లడిస్తున్నాయి. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, మరియు వినోదా మాధ్యమాల మీద అనియంత్రితంగా దృష్టిపెట్టడం ద్వారా విద్యార్థులు సంభావనాశీలత కోల్పోతున్నారు. ఇది దయ గుణాన్ని తగ్గించి, ఆవేశపూరిత ప్రవర్తనకు దారితీస్తోంది.
విద్యారంగం, తల్లిదండ్రులు, మరియు రాజకీయ నాయకుల సమాజం పట్ల సమిష్టి బాధ్యతను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ సమస్యలకు **ప్రతిస్పందించేందుకు క్రింది చర్యలు అవసరం:**
గురువుల సంఘాలు మరియు అసోసియేషన్లు. పాఠశాలలలో శ్రద్ధ, గౌరవం, మరియు క్రమశిక్షణ గుణాలను పెంపొందించాలి. విద్యార్థుల్లో పెరుగుతున్న హింసనుఅరికట్టడానికి అనువైన విధానాలు మరియు ప్రణాళికలపై దృష్టి సారించాలి. గురువుల ఎమ్మెల్సీలు మీడియా హింసా గౌరవాన్ని నిరసించేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవాలని సమాజంలో బాధ్యతాయుత కంటెంట్ సృష్టిని ప్రోత్సహించడానికి సంబంధిత వర్గాలతో కలిసి పనిచేయాలి. తల్లిదండ్రులు మరియు సంరక్షకులు తమ పిల్లల భద్రత, విద్య మరియు శ్రేయస్సును వినోదం లేదా వాహ్య సౌకర్యాల కన్నా ముందుగా ప్రాధాన్యత ఇవ్వాలి. పిల్లల మాధ్యమాలలో కలుషితమైన కంటెంట్‌కు అనుమతించకుండా, వారిలో కరుణ, బాధ్యత మరియు అవగాహన విలువలను బోధించాలి. మనం విద్యారంగానికి చెందినవారిగా, విద్యను మాత్రమే కాకుండా విద్యార్థుల నైతిక, భావోద్వేగ, మరియు మేధో వికాసానికి కాపాడే బాధ్యత కూడా వహించాలి. దయ, బాధ్యత మరియు గౌరవంపై ఆధారపడిన సమాజాన్ని నిర్మించడానికి మనం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.సురక్షితమైన, కరుణతో నిండిన సమాజాన్ని మా పిల్లల కోసం మరియు మా సమాజం కోసం నిర్మిద్దాం. ఆదరణతో, మనం మార్పును తీసుకురాగలుగుతాం.

# ఢిల్లీలో గాలిలో నాణ్యత కొద్దిగా బెటర్


-నిబంధనలతో మారుతున్న వాతావరణం



**న్యూఢిల్లీ, (నీలగిరిఎక్స ప్రెస్ )**
దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత మెరుగుపడింది. ఇటీవలే రాజధాని ప్రాంతంలో గాలి కాలుష్యం తీవ్ర స్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 500 మార్క్‌ను దాటింది. దీంతో కాలుష్య నియంత్రణకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-4 నిబంధనలు విధించారు. ఈ నిబంధనలు కాస్త సత్ఫలితాలనిచ్చాయి. ప్రస్తుతం రాజధానిలో గాలి నాణ్యత చాలా వరకూ మెరుగుపడింది. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో గాలి నాణ్యత మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ఏక్యూఐ లెవల్స్ 183గా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. చాందినీ చౌక్, ఐటీవో ప్రాంతాల్లో ఏక్యూఐ 183గా రికార్డైంది. ఓఖ్లా ఫేజ్-2లో 168, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ప్రాంతంలో 159, పట్పర్గంజ్‌లో 195, ఆయా నగర్‌లో 115, లోధి రోడ్డులో 124, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ -3 వద్ద 137గా ఏక్యూఐ నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆనంద్ విహార్‌లో 246, వాజీపూర్‌లో 208, ఆర్కేపురంలో 204, రోహిణిలో 217, పంజాబీ భాగ్‌లో 212, ముంద్కాలో 244తో పూర్ కేటగిరీలో ఏక్యూఐ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. ప్రస్తుతం ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో వాయుకాలుష్యం మెరుగుపడటంతో ఆంక్షలు సడలించారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేటప్టింది. కాలుష్యం మెరుగుపడటంతో జీఆర్ఏపీ-4 ఆంక్షల సడలింపునకు అనుమతి ఇచ్చింది. సుప్రీం అనుమతితో రాజధానిలో శుక్రవారం నుంచి పాఠశాలలు తెరచుకున్నాయి. ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో పాఠశాలలను పునఃప్రారంభిస్తున్నట్లు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గురువారం

# వడ్డీ రేట్లు యధాతథం..

-పోరేటు 6.50 శాతంగా కొనసాగింపు
-వడ్డీ రేట్లను ప్రకటించిన గవర్నర్ శక్తికాంత దాస్



**న్యూఢిల్లీ, (నీలగిరిఎక్స ప్రెస్ )**
దేశ ఆర్థిక వృద్ధి రేటు మందగించిన నేపథ్యంలో ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ నగదు నిల్వల నిష్పత్తిని 4.50 శాతం నుంచి 4 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచడంలో సహాయపడుతుందని, తద్వారా బ్యాంకులు వృద్ధిని వేగవంతం చేయడానికి మరింత ఎక్కువ రుణాలను పంపిణీ చేయగలవని భావిస్తున్నారు. ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రూ.1.16 లక్షల కోట్ల నగదును పెంచడంలో దోహదపడుతుంది. సెంట్రల్ బ్యాంక్ తన పాలసీ రేటులో అంటే రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటు 6.50 శాతం వద్ద కొనసాగుతోందని, ఫిబ్రవరి 2023 నుండి రెపో రేటులో ఎటువంటి మార్పు లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. క్యాష్ రిజర్వ్ రేషియోలో 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. %జ== -% 4.50 శాతం నుండి 4 శాతానికి తగ్గించారు. నగదు నిల్వల నిష్పత్తి తగ్గింపును రెండు దశల్లో అమలు చేయనున్నారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్ల అదనపు నగదు అందుబాటులోకి వస్తుంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ మూడు రోజుల సమావేశం డిసెంబర్ 4న ప్రారంభం కాగా, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం(డిసెంబర్ 6) ప్రకటించారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వృద్ధిని కొనసాగించడంతోపాటు ధరలను స్థిరంగా ఉంచడమే మా లక్ష్యం అని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. అదే సమయంలో వృద్ధిని కొనసాగించడం ముఖ్యమని, ఇది ఆర్‌బిఐ చట్టంలో కూడా ఉందన్నారు. జిడిపి వృద్ధి రేటు క్షీణతపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, ఆర్థిక వృద్ధి రేటు క్షీణతకు కారణం పారిశ్రామిక ఉత్పత్తి క్షీణత. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పారిశ్రామిక వృద్ధిరేటు 7.2 శాతం కాగా, రెండో త్రైమాసికంలో 2.1 శాతానికి తగ్గింది. తయారీ రంగం వృద్ధి రేటు తగ్గిందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగిందని, అయితే పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ తగ్గుతోందని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. ఆర్‌బీఐ వృద్ధి రేటు అంచనాను తగ్గించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, ఆర్‌బిఐ జిడిపి వృద్ధి రేటు 6.6 శాతంగా అంచనా వేసింది. ఇది అంతకుముందు 7.2 శాతం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జీపీపీ వృద్ధి రేటు 6.6 శాతంగా, నాల్గవ త్రైమాసికంలో 6.8 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది.



# పుష్పరాజ్ డామినేషన్ కంటిన్యూ..

## షారుక్ ఖాన్ జవాన్ రికార్డ్ బద్దలు..!

అల్లు అర్జున్  సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్   ఈ పాన్ ఇండియా సినిమా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై రికార్డుల వేట మొదలుపెట్టింది. పుష్ప 2 ది రూల్ రిలీజైన అన్ని సెంటర్లలో దాదాపు హౌస్‌ఫుల్ షోలతో విజయవంతంగా స్క్రీనింగ్ అవుతోంది. ఇప్పటికే ఓపెనింగ్ డేన నైజాం ఏరియాలో ఈ చిత్రం రూ.30 కోట్లు షేర్ రాబట్టి.. ఆర్‌ఆర్‌ఆర్ (రూ.23.38 కోట్లు)పై ఉన్న రికార్డును అధిగమించినట్టు వార్తలు వచ్చాయి. తాజాగా మరో అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకుందని బీటౌన్ సర్కిల్ కథనం. జవాన్ ఫస్ట్ డే రూ.65 కోట్లు వసూళ్లు రాబట్టగా.. పుష్ప 2 రూ.67 కోట్లతో రికార్డ్‌ను బీట్ చేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ లెక్కన పుష్ప 2 బాక్సాఫీస్ రికార్డుల మోత ఖాయమని పుష్పరాజ్ చెప్పకనే చెబుతున్నాడు మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.

# పెళ్లి పనులు షూరు..

## ఫోటోస్ షేర్ చేసిన హీరోయిన్ కీర్తి సురేష్..

సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకున్న కీర్తి సురేష్.. ఇప్పుడు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టబోతుంది. తన చిరకాల మిత్రుడు ఆంటోనీ తటిల్ ను కీర్తి పెళ్లి చేసుకోబోతున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటన వచ్చింది. వీరిద్దరి దాదాపు 15 ఏళ్లుగా స్నేహితులు. ఇద్దరి మధ్య స్నేహం ప్రేమగా మారి.. ఇరు కుటుంబాల అంగీకారంతో ఇప్పుడు పెళ్లి పీటలు ఎక్కనున్నారు. వీరిద్దరు ఈనెల 12న గోవాలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకోనున్నారు. ఇప్పటికే పెళ్లి తేదీ దగ్గరపడడంతో ఇందుకు సంబంధించిన పనులను స్టార్ట్ చేసినట్లు కీర్తి సురేష్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. తాజాగా కీర్తి తన సోషల్ మీడియా ఖాతాలో  వెడ్డింగ్ మొదలవుతుంది.. ' అంటూ గోవా ఫ్లైట్ టికెట్స్ ఫోటోలను షేర్ చేసింది. డిసెంబర్ 12న కీర్తి సురేష్, ఆంటోనీ పెళ్లి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. అయితే అదే రోజున సూపర్ స్టార్ రజినీకాంత్ పుట్టినరోజు కావడం విశేషం. వీరి పెళ్లికి ఇరు కుటుంబసభ్యులు, సన్నిహితులు, బంధువులు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. హిందూ సంప్రదాయం ప్రకారం కీర్తి మెడలో ఆంటోనీ తాళీ కట్టనున్నారు. అదే రోజు సాయంత్రం గోవాలోని ప్రముఖ చర్జిలో కీర్తి, ఆంటోనీ రింగ్స్ మార్చుకోనున్నారు. కీర్తి సురేష్ సౌత్ ఇండస్ట్రీలో నటిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. నేను శైలజ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన కీర్తి.. ఆ తర్వాత మహానటి సినిమాకు ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళంలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అగ్రకథానాయికగా గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు బాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటేందుకు రెడీ అయ్యింది కీర్తి. త్వరలోనే కీర్తి బ్యాచిలర్ లైఫ్ కు గుడ్ బై చెప్పేస్తుంది





# సూర్యకు జోడీగా త్రిష ఫిక్స్..

## - షూటింగ్‌లో జాయిన్ అయిన అందాల భామ

స్టార్ హీరో సూర్య రీసెంట్ గా కంగువ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సిరుత్తై శివ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ,యువి క్రియేషన్ సంయుక్తంగా నిర్మించాయి. రూ.350 కోట్లకు పైగా బడ్జెట్‌తో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలైంది. ఈ సినిమా తర్వాత తదుపరి సినిమాల్లో జోరుమీదున్నాడు హీరో సూర్య. ఇప్పటికే  సూర్య రెండు సినిమాల్లో నటించేందుకు సూర్య రెడీ అయ్యారు. కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్లో తెరకెక్కుతున్న సూర్య44 సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని ఫైనల్ వర్క్ జరుపుకుంటోంది. ఈ మూవీతో పాటు ఇప్పుడు ఆర్.జె. బాలాజీ దర్శకత్వంలో సూర్య 45 చిత్రంలో నటిస్తున్నాడు. విభిన్నమైన కథాంశంతో దర్శకుడు ఆర్జే బాలాజీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఈ టాలెంట్ట్ డైరెక్టర్ కు ఇది 3వ చిత్రం. ఇందులో హీరోయిన్ గా ఎవరు నటించబోతున్నారు అనే ప్రశ్నలు అభిమానుల్లో నెలకొని ఉండగా, నటి త్రిష నటిస్తోందనే వార్తలు వచ్చాయి. దాన్ని కన్ఫర్మ్ చేసేలా ఫొటోలు విడుదలై సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి గత నెలాఖరున పొల్లాచ్చిలో ఈ సినిమా పూజా కార్యక్రమాలు జరగ్గా, మరుసటి రోజు షూటింగ్ మొదలైంది. ఈ సినిమా షూటింగ్ ప్రారంభమై వారం రోజులు గడిచిన తర్వాత సూర్య45 నటి త్రిష జాయిన్ అయిందని తెలుస్తోంది. ఈ సందర్భంలో కోయంబత్తూర్‌లో వేసిన భారీ టెంపుల్ సెట్‌లో షూటింగ్ జరుగుతోంది. గతంలో మౌనం పసితే, ఆరు చిత్రాల్లో సూర్య, త్రిష జంటగా నటించారు.



# శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న నాగచైతన్య, శోభిత దంపతలు

అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల  వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరి వివాహ అంగరంగ వైభవంగా జరిగింది. తాజాగా నూతన జంట శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని  సందర్శించారు. అక్కినేని నాగార్జునతో కలిసి చైతూ-శోభిత జంట శుక్రవారం శ్రీశైలం వెళ్లారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనం చేశారు.




# ఓటీటీలోకి కంగావా

## ఓలుక్కేయండి మరీ..!

సూర్య హీరోగా శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కంగువా' ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. డిసెంబరు 8న ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. ఈ మేరకు ప్రైమ్ వీడియో ఎక్స్ వేదికగా పోస్టర్‌ను పంచుకుంది. తెలుగుతోపాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళ భాషల్లో ఇది అందుబాటులో ఉండనున్నట్లు తెలుస్తోంది. విశాపటానీ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బాబీదేవోల్ విలన్‌గా కనిపించారు. ఫ్రాన్సిస్ (సూర్య) గోవాలో ఓ బౌంటీ హంటర్. పోలీసులు కూడా చేయలేని పనుల్ని చేసి, అందుకుగానూ వాళ్ల నుంచి డబ్బు తీసుకుంటూ కాలం గడుపుతుంటాడు. ఏంజెలా (దిశా పటానీ)దీ ఇదే పని. ఒకప్పుడు వీరిద్దరూ ప్రేమికులే. ఆ తర్వాత విడిపోయి ఎవరి దారులు వాళ్లు చూసుకుంటారు. ఫ్రాన్సిస్, తన స్నేహితుడు (యోగిబాబు)తో కలిసి ఓ బౌంటీ హంటింగ్ పనిపై ఉన్నప్పుడే జీటా అనే బాలుడిని కలుసుకుంటారు. ఫ్రాన్సిస్, జీటా కలుసుకోగానే ఇద్దరికీ ఏదో తెలియని సంబంధం ఉన్న భావన కలుగుతుంది. ఆ తర్వాత ఆ బాలుడి ప్రాణానికి ప్రమాదం ఉందని అర్థమవుతుంది. మరి జీటాని కాపాడటానికి ఫ్రాన్సిస్ ఎలాంటి సాహసాలు చేశాడు. ఈ జీటాని వెంటాడుతున్నది ఎవరు? ఫ్రాన్సిస్, జీటా, 1070 సంవత్సరాల నాటి ప్రణవకోన యువరాజు కంగువా (సూర్య)కి మధ్య సంబంధం ఏమిటి? తదితర విషయాలు తెలియాలంటే సినిమాపై ఓ లుక్కేయాల్సిందే!